క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

చివ్వెంల : మండల పరిధిలోని కుడకుడ గ్రామానికి బీఆర్ఎస్ నాయకుడు మద్ది రమేష్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో అతడి మృతదేహాన్ని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి, కందాల దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయడమే లక్ష్యం

అర్వపల్లి : నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టడమే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు తాడోజు ఆచార్య అన్నారు. సోమవారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. గత కొన్నేళ్లుగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ ఆధ్వర్యంలో వేలాది మందికి సాయమందించినట్లు చెప్పారు. అయితే రాజకీయ నాయకులు, పోలీసులు కుమ్మక్కై శ్రీకాంత్‌రాజ్‌పై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. శ్రీకాంత్‌రాజ్‌పై తెలంగాణ ఉద్యమ సమయంలో ఉన్న కేసులు తప్ప మరే ఇతర కేసులు లేవని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బైరబోయిన సైదులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు, కొమ్ము విజయ్‌కుమార్, గుంటోజు నాగేంద్రచారి, రవికుమార్, వజ్జె చినవీరయ్య, అంకిరెడ్డి శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలుకు నివాళి



మృతురాలి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన జటంగి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో సోమవారం మృతురాలి కుటుంబాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, ఉప్పుల సురేష్, పల్స లింగయ్య, పన్నాల ఆశిరెడ్డి, మట్టపల్లి గంగయ్య, తండు సత్యనారాయణ, మల్యాల లింగమల్లు, రేణుగుంట్ల రాజలింగం, జటంగి మల్లయ్య, బుచ్చిబాబు పాల్గొన్నారు.

లచ్చమ్మ మృతికి సంతాపం

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కసనబోయిన లింగయ్య నాన్నమ్మ కసనబోయిన లచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. దీంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతీ వెంకన్న, కోడి కుమార్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2018-19విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు ఎస్.లక్ష్మీనారాయణ, ఎర్ర అంజన్‌రెడ్డి, మణికుమారి, శ్రీదేవి, షాజీరా బేగం, పద్మను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ స్థాయిల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం

కోదాడరూరల్ : తొమ్మిదేళ్లుగా అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ, స్వరాజ్యలక్ష్మి అన్నారు. లండన్‌లో ఉన్న వారి మనవడు రాయపూడి నాగఉమాయశ్వన్ జన్మదినం సందర్భంగా సోమవారం హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి కిట్టు, కంచుకొమ్ముల శంకర్, గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాంసింగ్ పాల్గొన్నారు.

ఊరూరా క్రిస్మస్ వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్దలు మాట్లాడుతూ క్రీస్తు బోధనలను వివరించారు. వేడుకల్లో పలువులు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేటలోని షాలోమ్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



సూర్యాపేటలోని షాలోమ్ ప్రార్థన మందిరంలో బైబిల్ చదువుతున్న యువతి



సూర్యాపేట : షాలోమ్ చర్చిలో వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఆర్డీఆర్



పెన్‌పహాడ్ : అనంతారంలోని డబ్ల్యూఎంఈ సీయోను చర్చిలో..



తిరుమలగిరిలోని సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు



సూర్యాపేట : సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో..



నాగారం : వర్ధమానుకోటలోని సీఎస్ఐ చర్చిలో..



చివ్వెంల : క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



నాగారంలోని సీఎస్ఐ చర్చిలో..



అర్వపల్లిలోని చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు



పేటలోని మన్నా చర్చిలో మాట్లాడుతున్న ఆర్డీఆర్



సూర్యాపేట : సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో గీతాలను ఆలపిస్తున్న మహిళలు



కాసింపేటలోని బేతస్త మందిరంలో చీరలను పంపిణీ చేస్తున్న పాస్టర్ దుర్గం ప్రభాకర్



న్యూ లైఫ్ మినిస్ట్రీస్‌లో పండ్లను పంపిణీ చేస్తున్న మామిడి సంసాన్



అంబేద్కర్ నగర్‌లోని విశ్వాస్ ప్రార్థన మందిరంలో చీరల పంపిణీ..



తిరుమలగిరిలోని కోవనెంట్ చర్చిలో..



అర్వపల్లి : రామన్నగూడెం చర్చిలో..



నూతనకల్ : అల్లునూరు చర్చిలో..



తుంగతుర్తిలోని సీఎస్ఐ చర్చిలో..



చివ్వెంలలో వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



మద్దిరాలలో వేడుకల్లో పాల్గొన్న సర్వోత్తమ్‌రెడ్డి



తిమ్మాపురంలో వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

అర్వపల్లి : వచ్చే నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని లోయపల్లి గ్రామ జియాన్ గాస్పెల్ ఫెలోషిప్ చర్చి పాస్టర్, సామాజిక కార్యకర్త బత్తుల రవి కోరారు. సోమవారం ఫెలోషిప్ చర్చిలో 2024 సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు చర్చి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంట సైదులు బత్తుల సతీష్, గంట మహేష్, మర్రికంటి భద్రయ్య, బొల్లె కృష్ణయ్య, నవీన్, లాలయ్య, వెంకటమ్మ, మనెమ్మ, ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : పేద విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం కోసం మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు పన్నాల రమామల్లారెడ్డి సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. పెదనెమిల గ్రామానికి చెందిన చిప్పలపెల్లి అభినయ్ ఐఐటీ ముంబైలో ప్రథమ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. అతడికి కాలేజీ ఫీజుకు డబ్బులు లేకపోవడంతో దాతలు సహకరించాలని స్నేహితులు, కుటుంబ సభ్యులు చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన ఎంపీటీసీ రూ.5వేల నగదును అందజేశారు.

నేడు వైద్యశిబిరం

తిరుమలగిరి : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత గుండె వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యుడు మందుల సామేల్ హాజరవుతున్నారని తెలిపారు.

గొట్టిపర్తి నుంచి హన్మకొండకు బస్సు సర్వీస్ కల్పించాలి

తుంగతుర్తి : సూర్యాపేట ఆర్టీసీ డిపో నుంచి తుంగతుర్తి మీదుగా వెంపటి, గొట్టిపర్తి, తొర్రూర్, హన్మకొండకు వెళ్లేలా బస్సు సౌకర్యం కల్పించాలని తెలంగాణ బీసీ వెల్ఫేర్ సంఘం సభ్యుడు కోతి రాములు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హన్మకొండకు, హైదరాబాద్‌కు బస్సులు లేక తుంగతుర్తి, వెంపటి, గొట్టిపర్తి గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి సూర్యాపేట డిపో నుంచి తుంగతుర్తి, వెంపటి, గొట్టిపర్తి, తొర్రూర్, హన్మకొండకు, సూర్యాపేట నుంచి తుంగతుర్తి, గొట్టిపర్తి, తిరుమలగిరి, హైదరాబాద్‌కు బస్సు సర్వీలను కల్పించాలన్నారు. ఆయనతో పాటు గ్రామస్తులు ఉన్నారు.

చెవిటి వెంకన్నకు భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించాలి

నాగారం : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను చెవిటి వెంకన్నయాదవ్‌కు కేటాయించాలని మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు పత్తేపురం రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి చెవిటి వెంకన్న యాదవ్ అని తెలిపారు. ఆయనతో వనం వెంకటేశ్వర్లు, సంకటి సందీప్, ఇరుగు ప్రశాంత్, పాదిల నవీన్, నాగరాజు, చర్లపల్లి రాజు, నరేష్, కుంభం లింగయ్య తదితరులు ఉన్నారు.

శివ మాలధారుల ఇరుముడి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కోడూరులో శివ మాలధారులు సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులతో శ్రీశైలం వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బాకు మల్లయ్య, స్వాములు మన్నె కిష్టయ్య, కె. వీరయ్య, కె. నాగయ్య, ఎం. శ్రీను, బి. సైదులు, శ్రీనివాస్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ ఆవిర్భావ వేడుకలు

దురాజ్‌పల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని సీపీఐ కార్యాలయం ధర్మభిక్షం భవనంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేసిందన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి పార్టీ శ్రేణులు, కార్మికులు, కర్షకులు, యువజనులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. బొమ్మగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, దొరెపెల్లి శంకర్, చామల అశోక్ కుమార్, నిమ్మల ప్రభాకర్, ఖమ్మంపాటి రాము పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బూర వెంకటేశ్వర్లు

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో వాజ్‌పేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, నాయకులు వై.ధీన్‌దయాళ్, కె.సోమయ్య, సీహెచ్.హన్మంతు, సుభాష్‌రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, నరేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గోవుల పంపిణీ

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిధిలోని మొండిచింత తండా గ్రామంలో గోశాల ఆధ్వర్యంలో సోమవారం పది మంది రైతులకు గోవులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వరరావు, రాధాకృష్ణ, ఉప సర్పంచ్ వెంకన్న, గోశాల నిర్వాహకులు నవీన్, రవి, తదితరులు పాల్గొన్నారు.



గోవులను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తాం

కోదాడఅర్బన్ : అయోధ్యలో జనవరి 22న జరిగే రామ మందిర ప్రారంభోత్సవం, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పూజించిన అక్షింతలు సోమవారం కోదాడకు చేసుకున్నాయి. ఈ సందర్భంగా అక్షింతలను కోదాడ నియోజకవర్గంలోని గ్రామాలకు పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్ నుంచి రామాలయం వరకు అక్షింతలు ఉన్న కళశాలను శ్రీరామ నామ స్మరణతో ఊరేగించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ జనవరి 1 నుంచి ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కోదాడ అసెంబ్లీ కన్వీనర్ దండాల సీతారామిరెడ్డి, శ్రీధర్, డాక్టర్ సైదేశ్వరరావు, శర్మ, ఓరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజా పాలన’ను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట : ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పట్టణంలోని వార్డుల్లో జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, జెడ్పీ సీఈఓ సురేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వార్డు అధికారులు, అంగన్‌వాడీ, మెప్మా, రెవెన్యూ, ఎలక్ట్రికల్, పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. సూర్యాపేట పట్టణంలోని 48 వార్డుల్లో ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన దరఖాస్తు ఫారంలను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆ దరఖాస్తులను నింపి 8 రోజుల్లో అందించి రశీదు పొందాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సంబంధిత దరఖాస్తును ఆన్‌లైన్‌లో పొందుపర్చనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్యామ్‌సుందర్ రెడ్డి, పట్టణ సీఐ రాజశేఖర్, రూరల్ సీఐ అశోక్‌రెడ్డి, విద్యుత్ డీఈ శ్రీనివాస్, మున్సిపల్ ఈఈజీకేడీ ప్రసాద్, మెప్మా పీడీ రమేష్‌నాయక్, డీఈ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి

చివ్వెంల : అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయని మండల పరిషత్ అధికారి ఎల్.లక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి ఒక్కరి నుంచి గ్రామ సభల్లో దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ప్రతి రోజు రెండు విడతలుగా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీఓ గోపి, ఏఓ ఆశాకుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రజాపాలనలో భాగంగా ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిరా కోరారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన గ్రామసభల షెడ్యూల్..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభల షెడ్యూల్‌ను మండల అధికారులు ప్రకటించారు. ఈ నెల 28న నాన్యతండా, కాసర్లపహాడ్, వేల్పుచర్లలో గ్రామసభలు జరగనున్నాయి. అలాగే 29న లోయపల్లి, కుంచమర్తి, 30న జాజిరెడ్డిగూడెం, ఉయ్యాలవాడ, వచ్చే నెల 2న అర్వపల్లి, కొమటిపల్లి, 3న రామన్నగూడెం, కొమ్మాల, 4న కోడూరు, సూర్యనాయక్‌తండా, 5న తిమ్మాపురం, పర్సాయపల్లి, 6న అడివెంల, బొల్లంపల్లి గ్రామాల్లో గ్రామ సభలు జరగనున్నాయని అధికారులు తెలిపారు.

ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభం



జాజిరెడ్డిగూడెం దేవాలయంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న అర్చకులు, భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో దాతల సహకారంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. దాతల విరాళాలు సుమారు రూ.30లక్షల వ్యయంతో ఆలయంలో రాజగోపురం, కల్యాణ మండపం, ఆలయానికి చుట్టూ రేకుల షెడ్డు తదితర పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ధనుర్మాస పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో సుప్రభాతసేవ, ఆరాధన, పుణ్యాహవచనం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతనామావళి, గోత్రనామాలు, సేవాకాలం, ఆళ్వార్లకు మంగళశాసనం, తొమ్మిదవ పాశురం తాత్పర్యం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీగోదాదేవికి పల్లకీసేవ, తీర్థప్రసాదగోష్టి, ఆరగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమార్ చార్యులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబు అయ్యంగార్, పవన్‌కుమార్, పాల్గొన్నారు.